29న టిటిడిసిలో మెగా జాబ్ మేళా

ప్రజాశక్తి -సామర్లకోట

సామర్లకోట టిటిడిసి శిక్షణా కేంద్రంలో ఈ నెల 29న నిరుద్యోగ యువతకు జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా జాబ్స్ కో ఆర్డినేటర్లు శివ, రేవతి తెలిపారు. బ్లూ ఓషన్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్, ఎల్‌జి ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్, టీము లీజు కంపెనీల్లో ఉద్యోగాలకు ఈ జాబ్ మేళాను నిర్వహించనున్నట్టు తెలిపారు. బ్లూ ఆప్షన్ కంపెనీలో ప్రోడక్ట్ ఆపరేటర్లుగా పని చేసేందుకు పదో తరగతి, ఇంటర్, ఐటిఐ, మెకానికల్ ఇంజినీరింగ్ అభ్యర్థులు అవసరమన్నారు. ఉద్యోగాలకు ఇంటర్ ఏదైనా డిగ్రీ విద్యార్హత గల యువతీ యువకులు అవసరమన్నారు. 18 సంవత్సరాల నుంచి 35 సంవత్సరాల లోపు యువతీ యువకులు ఈ ఇంటర్వ్యూలకు నేరుగా హాజరు కావాలన్నారు.

మిడ్డే మీల్స్ సమస్యలు పట్టని సర్కారు

- పూర్తిస్థాయిలో నిధులు ఇవ్వని వైనం
- కొనసాగుతున్న కార్మికుల కష్టాలు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

మధ్యాహ్న భోజనం పథకం అమలులో కూటమి ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తోందనే విమర్శలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. మెనూ ప్రకారం వండి పెట్టాలంటే ప్రభుత్వం ఇస్తున్న మెనూ బిల్లులు ఏమాత్రం సరిపోవడం లేదని వంట కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి పథకంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతున్నారు.

కాకినాడ జిల్లాలో 1,253 పాఠశాలల్లో 1,33,258 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో ప్రైమరీ విద్యార్థులు 36,832 మంది, యుపి విద్యార్థులు 9,552, హైస్కూల్ విద్యార్థులు 86,874 మంది ఉన్నారు. జిల్లాలో సుమారు 2,535 మంది కార్మికులు ఉన్నారు. పిల్లలకు పౌష్టికాహారాన్ని అందించడం, వారిని ఆకలి బాధ నుంచి దూరం చేయడంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో చేరే వారి సంఖ్యను పెంచే లక్ష్యాలతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని వీరంతా సమర్ధవంతంగా అమలు జరిగేలా కృషి చేస్తున్నారు.

భారంగా నిర్వహణ

ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణ భారంగా మారింది. అరకొర నిధులతో పాటు ప్రభుత్వం అసలు గ్యాస్ సిలిండర్లను సరఫరా చేయకపోవడం నిర్వాహకులకు సమస్యగా మారింది. గ్యాస్ మినహా కట్టెల పొయ్యిల మీదే వంటలు చేయకూడదని అధికారులు సెలవిస్తున్నారు. కానీ ఇచ్చే కొద్ది పాటి బిల్లులు ఏ మాత్రం సరిపోవడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా ప్రభుత్వం రైస్, గుడ్డు, చిక్కీ మాత్రమే సరఫరా చేస్తున్నారు. గ్యాస్, కూరగాయలు, నిత్యావసర సరుకులు, నూనెలు తదితర వస్తువులు కార్మికులే కొనుగోలు చేసుకోవాలి. వీటి నిమిత్తం ప్రభుత్వం 1 నుంచి 5 వరకు చదువుతున్న ఒక్కో విద్యార్థికి రూ.5.80 పైసలు, 6 నుంచి 10 వరకు చదువుతున్న వారికి రూ.9 ఇస్తున్నారు. ఇవి పెరుగుతున్న ధరలకు ఏ మాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొన్నేళ్లుగా వంట బిల్లులు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతున్నా పట్టించుకోవడం లేదని కార్మికులు వాపోతున్నారు. రెండు నెలలుగా వంట బిల్లుల సైతం పెండింగ్‌లో ఉండడంతో కిరాణా దుకాణాల వద్ద అరువులు తీసుకొచ్చి సరుకులు తెచ్చి వండి వడ్డిస్తున్న పరిస్థితులు ఏర్పడ్డాయి. బిల్లులు వచ్చిన తర్వాత దుకాణ యజమానులకు వడ్డీ సహా చెల్లించే దుస్థితి ఏర్పడిందని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పిల్లలకు భోజనం పెడుతున్న మధ్యాహ్న కార్మికులు

పథకానికి నిధులు పెంచాలి

ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. ప్రభుత్వం ఇస్తున్న బిల్లులు ఏ మాత్రం సరిపోవడం లేదు. తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ఇది చాలా దారుణం పెరుగుతున్న ధరలతో ఇప్పుడిస్తున్న నిధులు ఏ మూలకు సరిపోతాయి. ప్రభుత్వం ఆలోచించాలి.

- సింగంపల్లి బంగారమ్మ, మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు, పెద్దాపురం.

సమస్యలు పరిష్కరించాలి

ఉదయం నుంచి సాయంత్రం వరకు కష్టపడి పిల్లలకు భోజనం వండి వడ్డిస్తున్న కార్మికులను ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తోంది. పథకం పేరు మార్చినప్పటికీ సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. ప్రభుత్వం ఇస్తున్న మెనూ ఛార్జీలు సరిపోవడం లేదు. గ్యాస్ ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. వర్కర్ల పైనే భారం పడుతోంది. రూ.980 ఉన్న గ్యాస్‌ను బ్లాకులో రూ.1200 నుంచి రూ.1500 వరకూ వెచ్చించి కొనుగోలు చేస్తున్నాం.

- కరక సుబ్బలక్ష్మి, మధ్యాహ్న భోజన పథకం కార్మికురాలు, పెద్దాపురం

ధర్నా చేస్తున్న కానిస్టేబుల్ ఉద్యోగ అభ్యర్థులు

న్యాయం కోసం కానిస్టేబుల్ అభ్యర్థుల ధర్నా

ప్రజాశక్తి-కాకినాడ

రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని ప్రభుత్వం వెంటనే స్పందించి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న డిమాండ్ చేశారు. గురువారం కాకినాడలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు న్యాయం చేయాలని కోరుతూ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనకు దిగారు. ముందుగా కాకినాడ నగరంలో బాలాజీ చెరువు సెంటర్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బైఠాయించారు.

ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి జి.రామన్న మాట్లాడుతూ గత ప్రభుత్వం 2022 నవంబర్ 28న 6100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చిందని, జనవరిలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షకు 4.52 లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారని తెలిపారు. ఇందులో 92 వేల మంది అర్హత సాధించారని, రెండేళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత ఫిజికల్ ఈవెంట్స్ నిర్వహించారన్నారు. ఇప్పుడు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 20 వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మరి వాటి సంగతి ఏమిటని ప్రశ్నించారు. మూడేళ్లుగా నిరుద్యోగులు కోచింగ్ ఫీజులు, రూముల అద్దెలు కట్టలేక, పుస్తకాలు కొనలేక, కుటుంబాలను వదిలేసి చదువుకుంటుటే రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటున్నారు. యువగళంలో లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రశ్నిస్తానన్న పవన్ కల్యాణ్ అధికారంలోకి రాగానే గొంతు మూగబోయిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులకు కోర్టు కేసులు క్లియర్ చేసి మెయిన్స్ పరీక్షల తేదీలను ప్రకటించాలని కోరారు. డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పిడి.ప్రసాద్, జిల్లా నాయకులు టి.రాజా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతతో ఆటలు ఆడుతోందన్నారు. పది నెలలో ఎన్ని నోటిఫికేషన్లు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పట్ల ఇలాగే వ్యవహరిస్తే పెద్ద ఎత్తున పోరాటానికి దిగుతామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్ అభ్యర్థులు పవన్, నాయుడు, వేణుగోపాల్, ప్రవీణ్, వినీత్, సురేష్, హరీష్ కుమార్, జగన్, రామారావు, కృష్ణ, జగన్నాథరావు, పూర్ణ, శ్యాంబాబు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై సిపిఎం ధర్నా

ప్రజాశక్తి-తాళ్లరేవు

ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేశారు. ఈ ధర్నాలో పార్టీ జిల్లా కమిటీ నాయకులు ఎం.రాజశేఖర్, టి.ఈశ్వరరావు, సిహెచ్.రమణి, నాయకులు వి.రాబాబు మాట్లాడారు. మాధవరాయని పేట, శ్రీరామ నగర్‌లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, రెడ్డివారిపేటలో తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరారు. చొల్లంగిపేట పంచాయితీలోని కొబ్బరిచెట్టుపేటలో జి.వేమవరం పంచాయతీ సరిహద్దులో ఉన్న డ్రైనేజీకి అవుట్‌లెట్ నిర్మించాలని కోరారు. పటవల పంచాయతీ కొత్తూరు మత్స్యకార ప్రాంతంలో సిసి డ్రెయిన్,. రోడ్డు నిర్మాణం చేయాలని వినతిపత్రం అందించారు. కొత్తూరు ఎస్‌సిపేటలో డ్రైన్ అవుట్లెట్ నిర్మించాలని పలు సమస్యలను వివరించారు. ఈ ధర్నాలో దుప్పి అదృష్టదీపుడు, పాలెపు ఈశ్వరరావు, దడాల అబ్బులు, కన్నీడి నరసింహమూర్తి, చల్ల సంతోష్ కుమార్, దుప్పి అదృష్టదీపుడు, శీలి రాజు, భారతి రాజు, విప్పర్తి శ్రీనివాస్, గంటా దిలీప్, సునీత, రమణమ్మ, శ్రీదేవి, మహాలక్ష్మి పాల్గొన్నారు.

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన నాటక రంగాన్ని ప్రజలు ఆదరించడంతోపాటు ప్రభుత్వం కూడా ప్రోత్సహించాలని నాటక కళాకారుడు ఎ.దక్షిణామూర్తి పేర్కొన్నారు. రమణయ్యపేటలో గురువారం అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం నిర్వహించారు. కళాకారుడు జివికె.మోహన్ రావు మాట్లాడుతూ నేడు నాటక రంగం ఆధునికతను సంతరించుకుంటూ సామాజిక, రాజకీయ సమస్యలను సార్వజనీనకంగా రచిస్తూ సమగ్రంగా చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నాటక రంగ కళాకారులు ఎ.దక్షిణామూర్తి, జివికె.మోహన్ రావు, జి.సత్యానందం, బర్రే సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిమ్మకాయల వెంకటేశ్వరరావు, చింతపల్లి సుబ్బారావు, బుద్ధరాజు సత్యనారాయణ రాజు, రాజా, ప్రసాద్ నాయుడు, వై.కృష్ణ, మల్లీశ్వరి, మాధవి పాల్గొన్నారు.

బాధితులకు చెక్కు అందజేస్తున్న యనమల దివ్య

సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత

ప్రజాశక్తి-తుని

పలువురు అనారోగ్య బాధితులకు రూ.21 లక్షల 22 వేల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ప్రభుత్వ విప్ తుని ఎంఎల్ఎ యనమల దివ్య గురువారం పంపిణీ చేశారు. దివ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా రోగ్యమే లక్ష్యంగా ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్య సేవలను, వైద్య పరికరాలను ఏర్పాటు చేసి మెరుగైన వైద్య సేవలను అందిస్తున్నామని తెలిపారు. దీంతో పాటుగా సిఎం రిలీఫ్ ఫండ్ నిధులను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. యనమల రాజేష్, మోత్కూరు వెంకటేష్, అబ్బాయి, మల్ల గణేష్ పాల్గొన్నారు.

కుట్టు శిక్షణ వాయిదా

ప్రజాశక్తి-కాజులూరు

ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమం వాయిదా వేసినట్టు ఎంపిడిఒ జె.రాంబాబు తెలిపారు. శుక్రవారం నుంచి మహిళలకు ఉచితంగా ఇచ్చే కుట్టు శిక్షణ కార్యక్రమం ఈరోజు వరకు పలువురు మహిళలు దరఖాస్తులు చేసుకుంటూ ఉండడంతో పాటు లబ్ధిదారులను గుర్తించడంలో ఆలస్యం కావడంతో వాయిదా వేసినట్లు ఆయన తెలిపారు. శిక్షణ ఎప్పుడు ప్రారంభించేదీ మళ్లీ తెలియజేస్తామన్నారు.

నేటి నుంచి నూకాలమ్మ జాతర ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

కాండ్రకోటలోని శ్రీ నూకాలమ్మ అమ్మవారి జాతర ఉత్సవాలు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం అవుతాయని ఆలయ ఇఒ సౌజన్య తెలిపారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 28వ తేదీ రాత్రి జాగరణ ఉత్సవంతో ప్రారంభమయ్యే ఈ జాతర మే 11వ తేదీ వరకు 45 రోజులు పాటు జరుగుతుందన్నారు. ప్రస్తుత వేసవి ఎండలను దృష్టిలో పెట్టుకుని యాత్రికులకు మంచినీటి సౌకర్యంతో పాటు ఎటువంటి ఇబ్బందులూ పడకుండా చర్యలు చేపట్టామన్నారు. యాత్రికులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడకుండా వేగవంతంగా దర్శనం జరిగేలా క్యూలైన్లు ఏర్పాటు చేశామన్నారు. గ్రామ పంచాయతీ, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం, వివిధ ప్రభుత్వ శాఖల సమన్వయంతో ఈ జాతర ఉత్సవాలు యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వహిస్తామన్నారు.

దేశ యాత్రలో ఆదిత్య పూర్వ విద్యార్థి

ప్రజాశక్తి-గండేపల్లి

మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి తిలోత్తమన్.ఎస్ సంపూర్ణ భారతదేశ యాత్ర తలపెట్టి ఇప్పటివరకు 27 రాష్ట్రాలు, 5 కేంద్ర పాలిత ప్రాంతాలు చుట్టి వచ్చినట్టు తెలిపారు. ఆదిత్య విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన తిలోత్తమన్ ఆదిత్య ప్రో ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డిని కలుసుకుని తాను భారత దేశ యాత్ర సంగతి వివరించారు. ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డిని కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.

కలెక్టర్‌కు వినతి పత్రం ఇస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

పారిశుధ్యం మెరుగు పరచాలని వినతి

ప్రజాశక్తి-పిఠాపురం

పట్టణంలోని స్థానిక జగ్గయ్య చెరువు కాలనీలో పారిశుధ్యాన్ని మెరుగు పరచాలని మాజీ ఎంఎల్ఎ ఎస్‌విఎస్ఎన్ వర్మ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగలికి గురువారం వినతిపత్రం అందించారు. తొలుత కాలనీలో వర్మ పర్యటించారు. రాజీవ్ గృహకల్ప అపార్ట్మెంట్స్‌లో పారిశుధ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సక్రమంగా లేకపోవడంతో అపార్ట్మెంట్ చుట్టూ డ్రైన్లు బ్లాక్ అయ్యి, చెత్త చెదారంతో ఉన్నాయని, సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ లేక ట్యాంకులు నిండిపోయి అక్కడ నివాసం ఉండడానికి ఇబ్బందికర పరిస్థితి ఉందని, డ్రైనేజీ పైపులు మంచి నీళ్ల పైపులు లీకులతో ఉన్నాయని తెలిపారు.

29న ఉగాది కవి సమ్మేళనం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఉగాది సందర్భంగా పెద్దాపురం సాహితీ స్రవంతి, యుటిఎఫ్, ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఈ నెల 29న యాసలపు సూర్యారావు భవనంలో ఉగాది సాహిత్య సభ, కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్టు సాహితీ స్రవంతి కార్యదర్శి కొత్త శివ ఒక ప్రకటనలో తెలిపారు. సాహితీ స్రవంతి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ జోస్యుల కృష్ణ బాబు అధ్యక్షతన జరిగే ఈ సభలో యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కార్యదర్శి జి.ప్రభాకర వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ఈ సభలో సాహితీ స్రవంతి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గనారా, కాకినాడ నగర అధ్యక్షుడు మార్ని జానకి రామ చౌదరి, పెద్దాపురం గౌరవాధ్యక్షుడు చల్లా విశ్వనాథం, యుటిఎఫ్ మండల కార్యదర్శి జాన్ కెనడీ, పట్టణ కార్యదర్శి బేబీ గంగారత్నం, ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి రొంగల వీర్రాజు, జెవివి నాయకులు బి.అనంతరావు ప్రసంగిస్తారన్నారు.

ఇమ్మిగ్రేషన్ బిల్లుతో దేశ ప్రయోజనాల రక్షణ

ప్రజాశక్తి-కాకినాడ

దేశ ప్రయోజనాలు కాపాడడంతోపాటు, విదేశీ సందర్శకుల రక్షణకు నూతన ఇమ్మిగ్రేషన్, ఫారినర్స్ బిల్లు-2025 దోహదం చేస్తుందని కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. గురువారం లోక్ సభలో కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఇమ్మిగ్రేషన్, ఫారినర్స్ బిల్లు-2005పై జరిగిన చర్చలో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన నూతన ఇమ్మిగ్రేషన్ బిల్లు ద్వారా భారత్‌కు వచ్చే విదేశీ సందర్శకులు కచ్చితంగా చెల్లుబాటు అయ్యే సంబంధిత పత్రాలు కలిగి ఉండాల్సిన అవసరం ఉంటుందన్నారు. సాంస్కృతిక, ఆధ్యాత్మికపరంగా విరాజిల్లుతున్న భారత్‌ను సందర్శించేందుకు నేడు అనేక ప్రపంచ దేశాల సందర్శకులు ఆసక్తి కనబరుస్తున్నాయనేందుకు ఇటీవల జరిగిన మహా కుంభమేళను ఉదాహరణగా చూడొచ్చన్నారు.

ఫ్యామిలీ హెల్త్ క్లబ్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-పెదపూడి

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జిఆర్ఎస్ ఫ్యామిలీ హెల్త్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల డిప్యూటీ తహసిల్దార్ జె.గోవింద్ ప్రధాన ఎన్నికల అధికారిగా, ప్రముఖ న్యాయవాది మండ రాజారెడ్డి ఎన్నికల పర్యవేక్షకునిగా గురువారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలలో గొల్లల మామిడాడ గ్రామానికి చెందిన ద్వారంపూడి భాస్కర రెడ్డి అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన గతంలో లైన్స్ క్లబ్ అధ్యక్షునిగా పనిచేసి పలు సేవా కార్యక్రమాలను నిర్వహించి ప్రజల మన్ననలు పొందారు. అధ్యక్షుని ఎన్నిక అనంతరం ఎన్నికల పర్యవేక్షకునిగా ఉన్న మండ రాజారెడ్డి క్లబ్ నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. కార్యదర్శిగా పప్పు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షునిగా పడాల సత్యనారాయణ రెడ్డి (పిఎస్ఆర్), నల్లమిల్లి భాస్కర్ రెడ్డి, ట్రెజరర్‌గా ద్వారంపూడి బంగారెడ్డి, జాయింట్ సెక్రటరీగా ద్వారంపూడి సోమిరెడ్డి, జాయింట్ ట్రెజరర్‌గా ద్వారంపూడి శ్రీనివాస్ రెడ్డి, ద్వారంపూడి వెంకట కృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా పప్పు చిన్నారెడ్డి సహా మరో 10 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా క్లబ్ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ద్వారంపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ క్లబ్ అభివృద్ధికి తన వంతు సాయం అందిస్తానని తెలిపారు. ఎన్నికైన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సత్తి భగవాన్ రెడ్డి, మాజీ ఛాంబర్ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి, క్లబ్ మాజీ అధ్యక్షులు ద్వారంపూడి వెంకటరెడ్డి, సబ్బెళ్ళ అప్పారెడ్డి, సబ్బెళ్ల మోహన్ రెడ్డి, సబ్బెళ్ల శివన్నారాయణ రెడ్డి, సబ్బెళ్ల సూరన్న బాబు, కొవ్వూరి వెంకటరెడ్డి, ద్వారంపూడి బ్రహ్మానంద రెడ్డి, ద్వారంపూడి జగదీశ్వర్ రెడ్డి, ప్రత్యూష మురళి పాల్గొన్నారు.

ప్రలోభ పెడితే అది విజయం కాదు..

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

తమ పార్టీ సభ్యులను భయపెట్టి, ప్రలోభాలకు గురిచేసి ఈ ఎన్నికల్లో ఎంపిపిగా విజయం సాధించామని చెప్పుకోవడం కూటమి ప్రభుత్వం నియంతత్వ ధోరణికి అద్దం పడుతుందని రూరల్ మండల జెడ్‌పిటిసి, వైసిపి మండల అధ్యక్షుడు నురుకుర్తి రామకృష్ణ అన్నారు. రూరల్ మండలం ఎంపిపి ఎన్నిక అనంతరం మాజీ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు స్వగృహం వద్ద జెడ్‌పిటిసి కిట్టు, రూరల్ మండలం ఎంపిటిసి సభ్యులతో కలిసి పాత్రికేయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో కాకినాడ రూరల్ మండలం 18 ఎంపిటిసి స్థానాలకు వైసిపి 15 స్థానాలు గెలుచుకుందని తెలిపారు. తమ సభ్యులను కూటమి ప్రభుత్వ నాయకులు భయభ్రాంతులకు గురిచేసి ప్రలోభాలకు గురి పెట్టి ఏడుగురిని వారి పార్టీలో చేర్చుకున్నారని, ఇలా విజయం సాధించామని చెప్పుకోవడం దారుణమన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎంపిపి గోపిశెట్టి పద్మజ బాబ్జి పాల్గొన్నారు.

కార్టూ'నిజం'





ఎంపిపిగా ఎన్నికైన అనంతలక్ష్మితో కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పంతం నానాజీ, తదితరులు

ఎంపిపిగా నందిపాటి అనంతలక్ష్మి ఏకగ్రీవం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ మండల పరిషత్ అధ్యక్షురాలిగా నందిపాటి అనంతలక్ష్మి త్రిమూర్తులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో జెసి పర్యవేక్షణలో ఎన్నికల అధికారిగా డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఎంపిడిఒ పి.సతీష్ అధ్యక్షతన నిర్వహించారు. వైసిపికి చెందిన ఎంపిటిసిలు రాకపోవడంతో వైసిపి నుంచి జనసేనకు చేరిన ఏడుగురు, జనసేన పార్టీకి చెందిన ముగ్గురు ఎంపిటిసిలు ఎన్నికలో పాల్గొన్నారు. పండూరు ఎంపిటిసి నందిపాటి వెంకట శ్రీను, నేమాం ఎంపిటిసి గుత్తుల సత్తిబాబు ప్రతిపాదించగా 12 మంది ఎంపిటిసిలు కలిపి అనంతలక్ష్మిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంఎల్ఎ పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి సభ్యులు అందరూ కలిసికట్టుగా పని చేసి మండలాభివృద్ధికి జనసేన పార్టీ ఎంపిటిసిని ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎంపిపి అనంతలక్ష్మి మాట్లాడుతూ కూటమి సభ్యులకు జనసేన నాయకులకు, ఎంపిటిసిలకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం భారీ ఊరేగింపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రామచంద్రరావు, వైస్ ఎంపిపి బందిలి వీరీష, నులుకుర్తి వెంకటేశ్వరరావు, గీశాల శ్రీనివాసరావు, జనసేన రూరల్ కరప మండలాధ్యక్షులు కరెడ్ల గోవిందు, బండారు మురళి, సిరంగి శ్రీనివాసరావు, రాజు పాల్గొన్నారు.

నూతన ఉప సర్పంచిని అభినందిస్తున్న నాయకులు

పి.వేమవరం ఉప సర్పంచ్‌గా వీర రాఘవమ్మ

ప్రజాశక్తి - సామర్లకోట

పి.వేమవరం గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్‌గా 7వ వార్డు సభ్యురాలు మేడిది వీర రాఘవమ్మ ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ఎంఎస్ఎన్ రెడ్డి ఎన్నిక ధ్రువపత్రాన్ని ఆమెకు అందజేశారు. గురువారం పంచాయితీ కార్యాలయంలో ఎన్నిక నిర్వహించారు. పంచాయితీలో 10 మంది వార్డు సభ్యులుండగా ఆరుగురు సభ్యులు మేడిద వీర రాఘవమ్మకు మద్దతుగా ఓటు వెయ్యడంతో ఆమె ఉప సర్పంచిగా ఎన్నికయ్యారు. ఆమెను ఉప సర్పంచిగా ప్రకటించి ఎన్నికల అధికారి రెడ్డి ధ్రువీకరణ పత్రాన్ని అందజేశారు. రాఘవమ్మను పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు తుమ్మల రామస్వామి అభినందనలు తెలిపారు.

రైలు గేటు వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న ఇడి

రైల్వే స్టేషన్‌లో ఇడి విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే స్టేషన్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బిఎం.త్రిపాఠి విస్తృత తనిఖీలు చేపట్టారు. గురువారం ఆకస్మికంగా తనిఖీకి వచ్చిన ఈడికి రైల్వే స్టేషన్ మాస్టర్ ఎం.రమేష్ పుష్పగుచ్ఛం అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రైల్వే భద్రతకు సంబంధించి ఈడి స్టేషన్‌లో సిగ్నలింగ్ యూనిట్, ప్లాట్ ఫారాలపై పారిశుధ్యం, స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రత, స్టేషన్లో అభివృద్ధి పనులను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం స్థానిక రైలు గేటు వద్దకు వెళ్లి గేట్ మాన్ విధులు, అక్కడ ఉన్న రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు. ఈ తనిఖీల్లో విజయవాడ డివిజన్ పరిధిలోని అధికారులు, స్థానిక స్టేషన్ అధికారులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - కాట్రేనికోన

స్థానిక మార్కెట్ యార్డ్ సమీపంలో పేకాడుతున్న అయిదుగురు వ్యక్తులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1310 స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే సహించేది లేదని ఎస్ఐ అవినాష్ హెచ్చరించారు.

పురుగు మందు తాగిన వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపంతో ఈ నెల 26న వృద్ధుడు పురుగుల మందు తాగాడు. అతను చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. గురువారం పోలీసు వివరాలు ప్రకారం వసంతవాడ గ్రామానికి చెందిన దిడ్ల సత్తియ్య(76) ఇంటి వద్దనే తన భార్యతో ఉంటున్నాడు. ఈ మధ్యకాలంలో సత్తియ్య మతిస్థిమితం సరిగ్గా లేకుండా, అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మనస్థాపం చెందిన అతను బుధవారం పురుగుల మందు తాగాడు. వెంటనే అతనిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము గురువారం తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రౌతులపూడి

రాజవరం నుంచి గంగవరం వెళ్లే రహదారిలో గురువారం ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి చెందాడు. రాజవరం గ్రామానికి చెందిన దార్ల వీరాచార్యులు (66) సైకిల్‌పై వస్తుండగా ట్రాక్టర్ వెనుక భాగంలో పడి అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వడ్రంగి పని చేస్తూ కుటుంబానికి జీవనాధారం కల్పిస్తున్న కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గర్భిణి ఆత్మహత్యపై కేసు నమోదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జి.వేమవరంలో గర్భిణి గండి ప్రవల్లిక ఆత్మహత్య ఘటనలో వేధింపుల కేసుగా నమోదు చేసినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. అత్త, భర్త వేధింపుల వల్ల తన కుమార్తె మరణించిందని ప్రవల్లిక తండ్రి సలాది సత్యనారాయణ చేసిన ఫిర్యాదు మేరకు వేధింపులు కేసుగా నమోదు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపల్ సెంటర్‌లో గురువారం బస్సు ముందు చక్రం ఒక మహిళ కాలు మీదుగా వెళ్లడంతో ఆ మహిళ తీవ్రంగా గాయపడింది. కాకినాడ నుంచి వస్తున్న బస్సు పెద్దాపురం బస్టాండ్‌లోకి వెడుతుండగా అదే సమయంలో నడుచుకుంటూ వెళుతున్న మహిళ పాదం మీదుగా బస్సు ముందు చక్రం వెళ్లడంతో మహిళ గాయపడింది. వెంటనే చుట్టుపక్కల వారు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

రామ్మూర్తి, దినేష్‌ను సత్కరిస్తున్న ముస్లిములు

ఘనంగా ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - యానాం

రంజాన్ ఉపవాసదీక్షలను పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ యానాం అధ్యక్షుడు అడ్డాల దినేష్, నాయకుడు బుడ్డిగ రామ్మూర్తి ఆధ్వర్యంలో ముస్లిములకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ సందర్భంగా చారిత్రక జామియా మసీదు, వెంకటరత్నం నగర్‌లో ఇఫ్తార్ విందుకు అధిక సంఖ్యలో ముస్లిములు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మెల్లం చిన్న, చెక్కల అరుణ్ కుమార్, శ్రీమంతుల శ్రీధర్, జామియా మసీదు అధ్యక్షుడు ఎస్ఎం జిలానీ, వైస్ ప్రెసిడెంట్ కరీమ్, ట్రెజరర్ జిలానీ, సెక్రటరీ సుభానీ, జాయింట్ సెక్రటరీ ఎండి గౌస్ మొహియుద్దీన్, ముస్లిం పెద్దలు తాజుద్దీన్ బాషా, ఫిరోజ్ మహ్మద్, హమీద్ నవాజ్ పాల్గొన్నారు.

'వాష్' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడియం

పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో వాష్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి అన్నారు. గురువారం కడియం మండలం దుళ్ల హై స్కూల్లో రూ.15 లక్షలతో నూతనంగా నిర్మించిన భోజనశాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ వాష్ సంస్థ ద్వారా ప్రముఖ దాత యన్నమని లక్ష్మీపతి రూ.10 లక్షలతో హై స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మించడం, సైకిల్ స్టాండ్ నిర్మించడం, మినీ స్టేజ్ నిర్మించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు, పాఠశాలకు రంగులు వేయించినందున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం దాతలైన యన్నమని లక్ష్మీపతి, చిట్టూరి వెంకన్న చౌదరి వాష్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఆదిరెడ్డి సత్య రంగారావు. అనంతరం స్థానిక [illegible] రూ.7లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, సర్పంచ్ కొండపల్లి పద్మి, [illegible] నాయకులు మార్గాని సత్యనారాయణ, మజ్జి పద్మావతి, ముమ్మిడి దేవేంద్రగేశ్వరరావు, గుర్రపు సత్యనారాయణ, ప్రతిపాటి రామారావు చౌదరి, కంటిపూడి శ్రీను, ఆదిమూలం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ జాతరలో అశ్లీల నృత్యాలు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి

మూలపేటలో పోలేరమ్మ జాతరలో బుధవారం అర్ధరాత్రి అశ్లీల నృత్యాలు ప్రదర్శించారు. దీనిపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని నివారించవలసిన నాయకులే దగ్గరుండి నిర్వహించడం విడ్డూరంగా ఉందని పలువురు అంటున్నారు. పోలీసుల ఉదాసీన వైఖరిపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

అభివృద్ధి పనులకు నిధుల మంజూరు

ప్రజాశక్తి-రౌతులపూడి

మండలంలోని పలు రహదారి నిర్మాణ పనులకు రూ.6,85 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, పైల సాంబశివరావు, ఎంపిపి గంటిమల రాజ్యలక్ష్మి తెలిపారు. గురువారం టిడిపి కార్యాలయంలో వారు మాట్లాడారు. మండలాభివృద్ధికి భారీ మొత్తంలో నిధులు మంజూరు చేసిన ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో మాజీ సర్పంచులు పైల పైడ్రాజు, గొల్లు పెద్ద దివానం, చింతకాయల రాజబాబు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలి

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

సమాజంలో అందరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని వైసిపి నియోజకవర్గ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పిలుపునిచ్చారు. ఏలూరు, ప్రత్తిపాడులో గురువారం ఆయన పర్యటించారు. ఏలూరులో పాదాలమ్మ తల్లి వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపిపి గోళ్ల క్రాంతి సుధాకర్, జెడ్‌పిటిసి బెహరా రాజరాజేశ్వరి, దొరబాబు, కొట్టేటి రాయుడు, కొయ్య శ్రీను, రామిశెట్టి నాని పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో పోషణతో కూడిన విద్య

ప్రజాశక్తి-కిర్లంపూడి

స్థానిక శివాలయం వీధిలోని ఎంపిపి మెయిన్ పాఠశాలలో మూడు రోజులపాటు అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ తరగతులు నిర్వహించారు. పోషణ పడాయి, శిక్షణ గురువారం ముగిశాయి. చిల్లంగి కిర్లంపూడి సెక్టార్ పరిధిలో గల 44 మంది అంగన్వాడీ టీచర్లకు సూపర్ వైజరులు జి.సునీత బుసమ్మ శిక్షణ ఇచ్చారు. సిడిపిఒ పూర్ణిమ పాల్గొని మాట్లాడారు.

అధికారుల చొరవతో మహిళకు న్యాయం

ప్రజాశక్తి-ప్రత్తిపాడు

పాండవులపాలెంలో ఇటీవల ఒక భూమి తగాదా విషయంలో ఒక మహిళకు జరిగిన అన్యాయంపై అధికారుల చొరవతో ఆమెకు న్యాయం చేశారు. ఇరటా లక్ష్మికి చెందిన భూమిలోకి ఆమెను వెళ్లకుండా అడ్డాల సూర్యనారాయణ, అడ్డాల వీరన్న అడ్డుకోవడంతో లక్ష్మి సామాజిక మాధ్యమాల్లో వీడియో రిలీజ్ చేయడంతో సమస్య ఉన్నత అధికారుల దృష్టికి వెళ్లింది. దీంతో గురువారం అధికారులు స్పందించి ఇరువర్గాల మధ్య ఉన్న ఇబ్బందులను తొలగించి లక్ష్మికి తక్షణమే తనకున్న భూమి డాక్యుమెంటు ప్రకారం దారి ఇవ్వడానికి చర్యలు తీసుకున్నారు.

4న రాజమహేంద్రవరంలో ఆర్ట్ ఫెస్టివల్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ఏప్రిల్ 4న లాలా చెరువు రహదారి మార్గంలో 'అమరావతి చిత్ర కళా వీధి ప్రదర్శన'ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ సృజనాత్మకత, సాంస్కృతి కమిషన్ చైర్ పర్సన్ పి.తేజస్వి తెలిపారు. గురువారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో దీనికి సంబంధించిన పోస్టర్‌ను కల్చరల్ డైరెక్టర్ ఎం.మల్లిఖార్జునరావుతో కలిసి ఆమె ఆవిష్కరించారు.

శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మండల కార్యాలయంలో పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెద్దాపురం అర్బన్, సామర్లకోట అర్బన్ పరిధిలోని అంగన్‌వాడీలకు మూడు రోజులపాటు నిర్వహించిన శిక్షణా తరగతులు గురువారం ముగిశాయి. ఈ ముగింపు సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సిడిపిఒ జి.ఉష మాట్లాడుతూ అంగన్వాడీలందరూ ఈ శిక్షణా తరగతుల స్ఫూర్తితో తమ తమ అంగన్వాడీ కేంద్రాలను ఆహ్లాదకరమైన వాతావరణంలో తీర్చిదిద్ది ప్రభుత్వం నిర్దేశించిన విధంగా సేవలు అందించాలన్నారు.

బొట్టా అనిల్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి-కాకినాడ రూరల్

ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా ప్రముఖ రంగస్థల కళాకారుడు బొట్టా అనిల్‌ను నాగమల్లితోట శ్రీసత్య దంత వైద్యశాల సమావేశ మందిరంలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల మాట్లాడుతూ ప్రపంచ రంగస్థల దినోత్సవాన్ని ఏటా మార్చి 27న జరుపుకుంటారు. ఈ రోజు నాటక కళను, దాని అభ్యాసకులు, సాంస్కృతిక, మానవ వ్యక్తీకరణలో దాని పాత్రను గౌరవించడానికి అంకితం చేసినట్టు తెలిపారు.

రూ.2.7 కోట్లతో రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం రూరల్ గ్రామాలలో సుమారు రూ.2.7 కోట్లతో బిటి, సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్టు ఎంపిపి గొల్లపల్లి బుజ్జి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లో ఈ పనులు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో అధ్వానంగా తయారైన రహదారుల నిర్మాణానికి ఈ నిధులు ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జ్యోతుల పెదబాబు, పసల సూరిబాబు, కొప్పుల బాబ్జి, సూతి బూరయ్య, ఎస్‌జివి.సుబ్బరాజు, ధనేకుల భద్రం, చిక్కాల లక్ష్మణరావు, నూకతోటి ఈశ్వరుడు, పలివెల శ్రీను, పెంటకోట శ్రీధర్ ఉన్నారు.

చిల్లంగిలో చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-కిర్లంపూడి

చిల్లంగి గ్రామంలోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద గురువారం చలివేంద్రం ప్రారంభించారు. మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని బాటసారుల సౌకర్యార్థం ఆలయ కమిటీ సభ్యులు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గోడే బుజ్జి, దాడి కాశి, దిడ్డి చిట్టిబాబు, దిడ్డి గణపతి, దిడ్డి మురళీకృష్ణ, నైదాన రవి, పులిబంటి బుజ్జి, కరణం వీరబాబు తదితరులు ఉన్నారు.

ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ చినరాజప్ప

ప్రజాశక్తి - సామర్లకోట

రంజాన్ ప్రార్థనలో పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పాల్గొని ఇఫ్తార్‌లో పాల్గొన్నారు. సామర్లకోట పట్నంలోని పెన్షన్ లైన్‌లోని నూరాని జామియా మసీదులో గురువారంఉపవాస దీక్ష విరమణ అనంతరం ముస్లిం సోదరుల ఇఫ్తార్ విందులో ఎంఎల్ఎ చినరాజప్ప, నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కుమారస్వామి, బడుగు శ్రీకాంత్, బలుసు వాసు, వల్లూరి దొరబాబు, థామస్, మసీదు అధ్యక్షుడు ఎండి గౌస్, ఉపాధ్యక్షుడు షేక్ అమీర్, సెక్రెటరీ ఎండి సైపుల్లా పాల్గొన్నారు.

పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

పలువురికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-తాళ్లరేవు

కోరింగ కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో గురువారం కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ అగర్వాల్ ఆసుపత్రి వైద్యులు సుమారు వందమంది ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేశారు. కార్యక్రమాన్ని కళాశాల సెక్రటరీ ప్రగళ్లపాటి కనకరాజు, డైరెక్టర్ చిట్టూరి కలికి మూర్తి ప్రారంభించారు. ప్రిన్సిపల్ సువర్ణ జ్యోతి పాల్గొన్నారు.

5000 మంది రైతులకు రిజిస్ట్రేషన్

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన రైతు గుర్తింపు రిజిస్ట్రేషన్ ఏలేశ్వరం మండలంలో చురుగ్గా సాగుతోందని మండల వ్యవసాయ అధికారి బి.జ్యోతి అన్నారు. ఈ మేరకు గురువారం మండలంలోని భద్రవరం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె మాట్లాడారు. మండల పరిధిలోని 5 వేల మంది రైతులకు ఇప్పటికే రైతు విశిష్ట గుర్తింపు రిజిస్ట్రేషన్ పూర్తి చేశామని చెప్పారు. అనంతరం గ్రామంలోని రైతులకు వేసవిలో సాగు చేసుకుని అపరాల విత్తనాలను పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కూనపురెడ్డి సుబ్బారావు, జిగటాపు సూరిబాబు, విఆర్ఒ బాలరాజు, వ్యవసాయ సిబ్బంది సింహాద్రి, బందెల బాబ్జి ఉన్నారు.

వీలునామా దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, డోర్ నెం. 3-119/3రు కాపురస్తులు **కడియాల శ్రీనివాసకుమార్ గారి భార్య కడియాల లలితాకుమారి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 28-6-1995 సం॥రం తేదీన నా తండ్రి గారు అయిన గుబ్బల సత్యనారాయణ గారు నాకు వ్రాయించి యిచ్చిన వీలునామా దస్తావేజు నెం. 234/1995 (SRO, కాకినాడ) ను నేను ది. 26-1-2025వ తేదీన నా సోదరుడు పెదపూడి మండలం, పెదపూడిలో గల స్కూలుకు వెళ్లి తిరిగి రామేశ్వరం గ్రామం దగ్గరకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ వీలునామా దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది సెల్ నెంబరుకు గాని, అడ్రసు నందు గాని తెలియజేయగలరు.

కడియాల లలితకుమారి
W/o. శ్రీనివాసకుమార్, ఇంద్రపాలెం
సెల్: 78935 73429

పాఠశాలల విలీనంపై ఎంపిడిఒ సమీక్ష

ప్రజాశక్తి-కాజులూరు

మండలంలోని 13 ప్రాథమిక పాఠశాలల విలీనంపై విద్యార్థుల తల్లిదండ్రులతో ఎంపిడిఒ రాంబాబు, డిప్యుటీ వెంకటేశ్వరరావు, మండల విద్యాశాఖ అధికారులు డేవిడ్, జాన్, గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించారని,దీనిలో భాగంగా ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు చేరాలని లక్ష్యంతో పాఠశాలలో విలీనం చేసినట్టు తెలిపారు. ఉన్న పాఠశాలలను తగ్గించి మిగతా పాఠశాలలో చేరితే ప్రతి విద్యార్థికీ ప్రతి సబ్జెక్టుపై పూర్తి అవగాహన కల్పించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

సమీక్ష నిర్వహిస్తున్న ఎంపిడిఒ రాంబాబు

తల్లిదండ్రులు మాట్లాడుతూ పాఠశాలల విలీనం వల్ల తమ పిల్లలు ఇబ్బంది పడే అవకాశం ఉందని, పాఠశాల దూరం అవుతుండంతో మార్గమధ్యలో రహదారి సౌకర్యం లేక అనేక అవస్థలు పడుతున్నారని తెలిపారు.

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, కోరుపల్లి గ్రామం, డో.నెం. 2-27 కాపురస్తులు ఊబా రామకృష్ణ, తండ్రి: వెంకటేశ్వరరావు అను నా యొక్క పాస్‌పోర్టు నెం. **M7176857** ది. 15-03-2025న నిడదవోలు బస్టాండ్ దగ్గర నుంచి మా ఇంటికి వెళ్ళుచుండగా దారి మధ్యలో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

ఊబా రామకృష్ణ
తండ్రి: వెంకటేశ్వరరావు
ఫోన్: 9581384870

'సిపి రెడ్డి' ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

రాజమహేంద్రవరం : సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక డీలక్స్ సెంటర్ హీరో షోరూం ముందు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని రోటరీ క్లబ్ రాజమండ్రి సిటీ అధ్యక్షులు నరసింహారావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నరసింహారావు మాట్లాడారు. 15 ఏళ్లుగా సిపి రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పలు సామాజిక, ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సిపి రెడ్డి అధినేత మాట్లాడుతూ దాహార్తుల కోసం ప్రతి రోజు మజ్జిగ, రక్షిత మంచినీరు పంపిణీ చేస్తామన్నారు.

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KAKINADA DIVISION

Tenders are invited from contractors for NIT No. 82 & 83/2024-25, Dt: 27-03-2025 in Dr. B.R. Ambedkar Konaseema District for 2 works ie., Alamuru & Ravulapalem, ranging from Rs. 17.30 Lakhs to Rs. 25.00 Lakhs.
Last date for receipt of tender Dt: 11-04-2025 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457.

Sd/- **EXECUTIVE ENGINEER**
APEWIDC, Kakinada

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - సీతానగరం

పురుషోత్తపట్నం శ్రీ సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి హామీ ఇచ్చారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు రెండు నెలల జీతం రూ.20 లక్షల రూపాయల చెక్కును కలెక్టర్ పి.ప్రశాంతి, రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణతో కలిసి అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జీతభత్యాల సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ విషయమై సానుకూలంగా స్పందించారన్నారు. వేసవి దృష్ట్యా తాగునీరు సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.చిన్నరాముడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బి.గిరి, యూనియన్ అధ్యక్షులు కట్టుమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీ ఉండ్రు ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

1 నుంచి పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను నమోదు పెంచేందుకు యుటిఎఫ్ కార్యాచరణ అమలు చేయబోతుందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.వెంకటేశ్వర్లు తెలిపారు. యుటిఎఫ్ జిల్లా శాఖ సమావేశం గురువారం రాజమహేంద్రవరం యుటిఎఫ్ కార్యాలయంలో ఉపాధ్యాయుల విజయగౌరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యుటిఎఫ్ నేతృత్వంలో ఏప్రిల్ ఒకటి నుంచి 15వ తేదీ వరకు ఉపాధ్యాయులంతా ఆయా పాఠశాలల ఆవాస ప్రాంతాల్లో ఎన్‌రోల్‌మెంట్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఊరి బడిని నిలబెట్టేందుకు ఉపాధ్యాయులందరూ నడుం కట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. అందుకోసం కొత్త పుస్తకాలు చదవాలని పిలుపునిచ్చారు.

తుని పురపాలక సంఘం

ఆర్‌ఒసి నెం. 388/2017/ఇ1 — తేది.27-03-2025

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

తుని పురపాలక సంఘము నందు 15వ ఆర్థిక సంఘ నిధులు నుండి 6 పనులు మరియు సాధారణ నిధుల నుండి 16 పనులు చేపట్టి పూర్తిచేయుటకు "ఇ" ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది. 01-04-2025 ఉదయం గం॥ 11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ, ఫోన్ నెం. 9849905806, 9849919375, 08854-253506, e-mail: tunimunicipality@gmail.com

సం/- **ఎ.వెంకటరావు**
కమిషనరు, తుని పురపాలక సంఘం

గ్రామపంచాయతీ కార్యాలయం, పోతవరం

టెండరు నోటీసు

రి.క. నెం.8/2025 — తేది.25-03-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, పోతవరం గ్రామపంచాయతీకి 2025-26 సం॥మునకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 29-03-2025 సం॥ము తేదీ శనివారం మధ్యాహ్నం 12.00 గంటల వరకు పోతవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సదరు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి, సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి అయిటముల వివరము	టెండరు ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన ముగ్గు, బ్లీచింగ్, మొ॥ ప్రజారోగ్య సామాగ్రి సప్లయి చేయుటకు	రూ. 200/-
2	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన చేతిపైపులు మరియు కుళాయి విడిభాగములు సప్లయి చేయుటకు	రూ. 200/-
3	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన వీధి దీపముల విడిభాగములు మరియు క్రొత్త ఎల్ఇడి లైట్లు సప్లయి చేయుట	రూ. 200/-
4	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన స్టేషనరీ మరియు బుక్కు ఫారములు సప్లయి చేయుటకు	రూ. 200/-
5	2025-2026 సంవత్సరమునకు గాను వీధి లైట్లు రిపేర్లు చేయుటకు	రూ. 200/-

సం/- **శ్రీ వడలి కొండయ్య**
సర్పంచ్, గ్రామపంచాయితీ, పోతవరం

సం/- **శ్రీ జి.లక్ష్మీనారాయణ,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ. పోతవరం

80 మందికి రంజాన్ తోఫా పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వరహాలయ్యపేట బాసు టైలరింగ్ సెంటర్‌లో గురువారం నూర్ బాషా సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు 80 మందికి రంజాన్ తోఫా పంపిణీ చేశారు. అనంతరం సూరిబాబు రాజు మాట్లాడారు. మైనారిటీలు, అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి సిఎం చంద్రబాబు అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేన్నట్టు చెప్పారు. తూతిక రాజు, బొడ్డు ఉదయ్ శంకర్, రాయవరపు వరలక్ష్మి, యాళ్ల వీరబాబు, ఎండి ఆరిఫ్ ఆలీ, డి.హరి, షేక్ సత్తార్, షేక్ అబ్దుల్లా, షేక్ మస్తాన్, షేక్ ఖాదర్ బాషా పాల్గొన్నారు.

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కం సెషన్స్ జడ్జి (MACT) అమలాపురం వారి కోర్టులో
M.V.O.P. No. 53/2023

Between:
విప్పర్తి శివ నాగ వీర వెంకటలక్ష్మి దుర్గాదేవి — **-పిటీషనరు**
మరియు
అడ్డాల తరుణ్‌కుమార్ అండ్ అనదర్ — **-రెస్పాండెంట్స్**

To:
1. అడ్డాల తరుణ్‌కుమార్, S/o. శివ మోహన్‌రావు, డో.నెం. 4-2-3, తోటవారి వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా — ***-1వ రెస్పాండెంటు***

పై నెంబరు కోర్టులో పిటీషనరు రెస్పాండెంట్లు నుండి Compensation Amount యిప్పించవలసినదిగా కోరుతూ U/S 166 MV Act 1988, R/W R-455, AP Rules 1989 (Amended Act 54/1994) క్రింద పిటీషను దాఖలు చేసినారు. సదరు 1వ రెస్పాండెంటు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకోనందున **ది. 11-4-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** 1వ రెస్పాండెంటు పైన తెలిపిన వారి కోర్టులో స్వయంగా గాని, వకీలు వారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

అబ్బిరెడ్డి సురేష్
అమలాపురం — పిటిషనరు తరపు న్యాయవాది
26-3-25 — అమలాపురం, సెల్:9347821928

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 13/2024

Between:
నల్లమిల్లి శివానందరెడ్డి — **-వాది**
మరియు
జగదీష్ ప్యాకెజ్స్, రిప్రెజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్, కె.జగదీశ్వరరెడ్డి మరియు వగైరా — **-ప్రతివాదులు**

To:
1వ ప్రతివాది: జగదీష్ ప్యాకెజ్స్, పార్టనర్‌షిప్ పేరా రామచంద్రాపురం, రిప్రెజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్: కర్రి జగదీశ్వరరెడ్డి

2వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాదులు అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి — అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 — సెల్: 9912946959

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 14/2024

Between:
గొలుగూరి కుమార్‌రెడ్డి — **-వాది**
మరియు
కర్రి జగదీశ్వరరెడ్డి — **-ప్రతివాది**

To:
1వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి — అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 — సెల్: 9912946959

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 15/2024

Between:
కట్టా సత్యనారాయణ — **-వాది**
మరియు
జగదీష్ ఫ్లప్ ట్రేస్ ప్యాకెజ్స్, రిప్రెజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్, కె.జగదీశ్వరరెడ్డి మరియు వగైరా — **-ప్రతివాదులు**

To:
1వ ప్రతివాది: జగదీష్ ప్యాకెజ్స్, పార్టనర్‌షిప్ పేరా రామచంద్రాపురం, రిప్రెజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్: కర్రి జగదీశ్వరరెడ్డి

2వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాదులు అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి — అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 — సెల్: 9912946959

వీలునామా దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, డోర్ నెం. 3-119/3రు కాపురస్తులు **కడియాల శ్రీనివాసకుమార్ గారి భార్య కడియాల లలితాకుమారి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 28-6-1995 సం॥రం తేదీన నా తండ్రి గారు అయిన గుబ్బల సత్యనారాయణ గారు నాకు వ్రాయించి యిచ్చిన వీలునామా దస్తావేజు నెం. 234/1995 (SRO, కాకినాడ) ను నేను ది. 26-1-2025వ తేదీన నా సోదరుడు పెదపూడి మండలం, పెదపూడిలో గల స్కూలుకు వెళ్లి తిరిగి రామేశ్వరం గ్రామం దగ్గరకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ వీలునామా దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది సెల్ నెంబరుకు గాని, అడ్రసు నందు గాని తెలియజేయగలరు.

కడియాల లలితకుమారి
W/o. శ్రీనివాసకుమార్, ఇంద్రపాలెం
సెల్: 78935 73429

ప్రకటన

నా క్లయింట్ తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, టీచర్స్ కాలనీ, శ్రీరామనగర్ పోస్ట్, డోర్ నం.17-31-9 కాపురస్థులు **యెన్నంశెట్టి లేటు అప్పలనాయుడు గారి కుమారుడు యెన్నంశెట్టి రాములు అనే రాములు నాయుడు,** వయస్సు 71 సంవత్సరములు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ వయస్సురీత్య, వృద్ధాప్యపు సమస్యలరీత్య, నరముల సమస్యల వలన Brain Stroke వచ్చినది. నా క్లయింట్ అనారోగ్య సమయంలో, నా క్లయింట్‌ని నమ్మించి, నిశ్శహాయుడిని చేసి, మోసం చేసి కొంతమంది ఖాళీ ప్రామిసరీ నోట్ల మీద, ఖాళీ స్టాంప్ పేపర్స్ మీద మరియు ఖాళీ Conquest పేపర్స్ మీద, ఖాళీ చెక్కుల మీద సంతకములు తీసుకున్నారని తెలియవచ్చినది. నా క్లయింటు మెరుగైన వైద్యం తీసుకున్నందున ఆరోగ్యం కుదుటపడినది. నా క్లయింట్ అనారోగ్య సమయములో చేసిన లావాదేవీలు ఏమియు చెల్లవు అని తెలియజేయుచున్నారు. ఆ సమయంలో లావాదేవీలుపై, ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో ఈ దిగువ తెలియజేసిన అడ్రస్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసినదిగా తెలియజేయు చున్నాము. లేనియెడల తదుపరి వచ్చు క్లెయిమ్‌లు నా క్లయింట్‌ను బైండ్ చేయవు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఎం.సూర్యమోహనరావు
అడ్వకేట్, డో.నెం.12-1-25/3
జిల్లా కోర్టు వెనుక, శేషయ్యమెట్ట
రాజమండ్రి, సెల్: 9494008816

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమండ్రి 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 1/2024, O.S. 480/2017

Between:
చుక్కా ముత్యాలమ్మ W/o. పాండురంగ, హిందూ,వయసు.50, R/o. డో.నెం. 12-12-3గొర్రెలవారి వీధి, ఆర్యాపురం, రాజమండ్రి — ***...DHr***

AND

1. పాట్నాల పోతురాజు, S/o, late రామయ్య, హిందువు, వయస్సు 55, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

2. పాట్నాల సత్య శ్రీనివాసు, S/o. పోతురాజు, హిందువు, వయస్సు 35, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

3. పాట్నాల రాజేష్, S/o. పోతురాజు, హిందువు, వయస్సు 30, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

4. గొర్రెల లక్ష్మి,W/o. గణేష్, D/o. పాట్నాల పోతురాజు, హిందువు, వయస్సు 30, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

5. పాట్నాల దుర్గ, D/o. పాట్నాల పోతురాజు, హిందువు, వయస్సు 25, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.

...JDrs

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr's తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 23-4-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

E.G.District, Rajahmundry Sub-registry, Rajamahendravaram Mandal, Rajamahendravaram Municipality, Ward No. 9 Door No. 17-18-5/1,T.S.No; 122Pold D.No;9/250. Mangalore led house and vacant site in three items they are within the following boundaries:

Item No:I.
EAST: Patnala Apparao Joint wall in between of this property between 14 feet. **SOUTH:** 3rd Item property 9-10 feet. **WEST:** Pilli Suryakantham and others property 4 feet. **NORTH:** Patnal Venkataramana's Joint wail. 9-4 feet.
In-between the following boundaries and extent of 15 Sq Yards with all easement rights.

Item No;II.
EAST: MUMMIDI PADDA RAJU'S COUMPOUND WALL 37.6 feet. **SOUTH:** CHINA PARUPALLI'S PROPERTY 2 feet. **WEST:** Some extent of PATNAL APPARAO'S PROPERTY and Item No;III. 37.6 feet. **NORTH:** MAIN ROAD. 3 feet.
In-between the following boundaries and extent of 10.4/9 Sq Yards with all easement rights.

Item No;III.
EAST: ITEM NO II 3-0 feet. **SOUTH:** CHINA PARUPALLI'S PROPERTY 19-8 feet. **WEST:** PILLI SURYAKANTHAM AND OTHERS-5.0 feet. **NORTH:** Some extent of Ist Item and Patnala Apparao's property. 19-8 feet.
In-between the following boundaries and extent of 6-2/3, Sq Yards with all easement rights.

The property situated within the above boundaries with all kinds of easementary rights etc.,

DHr విలువ : రూ.4,00,000-00
అమీనా విలువ : రూ.6,40,000-00
మార్కెట్ విలువ: రూ. 6,40,000-00
JDr విలువ: ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)

కె.ఎల్.ఆర్.ప్రకాష్, అడ్వకేట్
డో.నెం. 17-15-8/4, కృష్ణ నగర్
రాజమండ్రి — సీతంపేట, రాజమండ్రి
27-03-25 — సెల్: 9849474406